క్లుప్తంగా

రాపర్తి శ్రీనివాస్‌గౌడ్‌కు అవార్డు



అవార్డు అందుకుంటున్న శ్రీనివాస్‌గౌడ్

భానుపురి : ఆలిండియా అసోసియేషన్ ఆధ్వర్యంలో ముంబాయిలో ఈ నెల 5నుంచి 7వ తేదీ వరకు మూడురోజుల పాటు జరిగిన ఫొటోఫేర్ ఎగ్జిబిషన్‌లో తెలంగాణ రాష్ట్ర ఫొటో అండ్ వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, సూర్యాపేట పట్టణానికి చెందిన రాపర్తి శ్రీనివాస్‌గౌడ్‌కు అవార్డు లభించింది. శనివారం హెచ్‌పీ ఇండిగో సంస్థ నిర్వాహకుడు మూర్తి చేతుల మీదుగా శ్రీనివాస్‌గౌడ్ ఈ అవార్డును అందుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎస్‌కే హుస్సేన్, ఫొటో టెక్ సీఈఓ అభిమన్యురెడ్డి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు వీరేంద్రబాబు, కర్ణాటక రాష్ట్ర అధ్యక్షుడు పరమేష్, తమిళనాడు రాష్ట్ర అధ్యక్షుడు శివ, గోవా అధ్యక్షుడు సవాస్కర్, భూపాల్, ఓం ప్రకాష్, జూలూరు మధు, శరత్‌సాగర్, పురుషోత్తం పాల్గొన్నారు.

12న మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఈ నెల 12న ఉదయం 11గంటలకు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ మన్నె రేణుకలక్ష్మీనర్సయ్య అధ్యక్షతన జరుగుతుందని ఎంపీడీఓ పి.విజయ తెలిపారు. ఈ సమావేశానికి అన్నిశాఖల అధికారులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు విధిగా హాజరుకావాలని కోరారు.

9న బీఎన్ శత జయంతి సభ



పోస్టర్లు ఆవిష్కరిస్తున్న నాయకులు

తిరుమలగిరి : భీంరెడ్డి నర్సింహారెడ్డి (బీఎన్) శత జయంతి వార్షికోత్సవ సభను విజయవంతం చేయాలని ఎంసీపీఐ (యూ) తుంగతుర్తి డివిజన్ కార్యదర్శి నలుగూరి రమేష్ కోరారు. శనివారం తిరుమలగిరిలో సభ పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ నెల 9వ తేదీన సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగే సభకు ప్రజలు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎస్‌కే.నజీర్, వరికుప్పల వెంకన్న, వేముల పెద్దనర్సయ్య, కొత్తగట్టు మల్లయ్య, పత్తెపురం యాదగిరి, వీరపాపయ్య, సుధీర్ పాల్గొన్నారు.

బీరువా, స్టడీ చైర్ల బహూకరణ



జాజిరెడ్డిగూడెం గ్రంథాలయానికి సామగ్రి బహూకరిస్తున్న దాతలు

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం మండల కేంద్రంలోని గ్రంథాలయానికి అదే గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు కోటమర్తి వీరన్న, నల్లగంటి సత్తయ్యలు శనివారం బీరువా, స్టడీ చైర్లు, ప్యాడ్లను బహూకరించారు. గ్రంథాలయ అభివృద్ధికి దాతలు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో లైబ్రేరియన్ దార శ్రీనివాస్, దాతలు కోటమర్తి వీరన్న, నల్లగంటి సత్తయ్య, వెంకన్న, సోమయ్య, బండారి నవీన్, నర్సింగ విజయ్, కోటమర్తి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

ఇటుక బట్టీల్లో బాలకార్మికులతో పనులు

ఆత్మకూర్ (ఎస్) : ఇటుక బట్టీల్లో బాలకార్మికులతో పనులు చేయిస్తున్నారని, సంబంధిత యజమానిపై అధికారులు తగు చర్యలు తీసుకోవాలని ఎంవీఎఫ్ మండల ఇన్‌చార్జ్ వత్సవాయి లలిత డిమాండ్ చేశారు. పాతసూర్యాపేట శివారులోని ఇటుక బట్టీలను శనివారం నెమ్మికల్లు, పాతసూర్యాపేట పాఠశాలల ఉపాధ్యాయులతో కలిసి ఆమె సందర్శించారు. ఒరిస్సా రాష్ట్రం నుంచి 50 కుటుంబాలు రెండు నెలల క్రితం వలస రాగా దాదాపు 40 మంది విద్యార్థులు బట్టీల్లో పనిచేస్తున్నట్లు గుర్తించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. రెండు నెలల నుంచి విద్యార్థులను బడికి దూరం చేసి బట్టీల్లో పనిచేయించుకుంటున్న యజమానిపై అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు వెంటనే హిందీ వలంటీర్‌ను నియమించి విద్యనందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నెమ్మికల్లు, పాతసూర్యాపేట పాఠశాలల ప్రధానోపాధ్యాయులు నూగూరు రంగాచారి, ప్రకాష్, ఎంవీఎఫ్ ఆర్గనైజర్ నాయిని సైదులు పాల్గొన్నారు.



ఇటుక బట్టీల్లో పనిచేస్తున్న చిన్నారులు

గ్రామాల అభివృద్ధికి నిధులు

- తుంగతుర్తి నియోజకవర్గానికి రూ.1.40కోట్లు మంజూరు
- రోడ్లు, కల్వర్టులు, డ్రెయినేజీలు తదితర పనులకు మోక్షం



జాజిరెడ్డిగూడెంలో మరమ్మతులు చేపట్టాల్సిన గంగదేవమ్మ ఆలయం దారి



మర్రిబావి తండాలో కల్వర్టు నిర్మించాల్సిన ప్రదేశం

అర్వపల్లి : నియోజకవర్గ అభివృద్ధి ప్రోగ్రాం(సీడీపీ) ద్వారా తుంగతుర్తి నియోజకవర్గ అభివృద్ధికి నిధులు మంజూరు అయ్యాయి. ఈ నిధులతో గ్రామాల్లో రోడ్ల మరమ్మతు, సీసీ రోడ్ల నిర్మాణం, కమ్యూనిటీ హాళ్ల నిర్మాణం, ప్రహరీలు, బోర్‌వెల్స్ ఏర్పాటు, కల్వర్టుల నిర్మాణం, సీసీ కెమెరాల ఏర్పాటు, మురుగు కాలువల నిర్మాణం తదితర పనులు చేపట్టనున్నారు. 2022–23 సంవత్సరానికి గానూ ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిశోర్‌కుమార్ సీడీపీ ద్వారా ఈ నిధులను మంజూరు చేశారు. ఈ నిధులతో నియోజకవర్గంలోని వివిధ మండలాల్లో 30 పనులను చేపట్టనున్నారు.

మండలాల వారీగా చేపట్టే పనులు ఇవే..

నాగారం మండలానికి రూ.25లక్షలు, తుంగతుర్తి మండలానికి రూ.53లక్షలు, జాజిరెడ్డిగూడెం మండలానికి రూ.18లక్షలు, తిరుమలగిరి మండలానికి రూ.26.50లక్షలు, నూతనకల్ మండలానికి రూ.18లక్షల చొప్పున మంజూరయ్యాయి. తుంగతుర్తి మండలంలోని సంగెంకు రూ.5లక్షలు, తుంగతుర్తిలో సీసీ కెమెరాలకు రూ.5లక్షలు, దేవునిగుట్టతండాకు రూ.5లక్షలు, కాశితండాకు రూ.5లక్షలు, రామన్నగూడెం తండాకు రూ.5లక్షలు, వెంపటికి రూ.3లక్షలు, గాజులగూడేనికి రూ.5లక్షలు, గానుగుబండకు రూ.5లక్షలు, బండరామారం గ్రామానికి రూ.5లక్షలు, తుంగతుర్తిలో ఫీడర్ చానల్‌కు రూ.5లక్షలు, తుంగతుర్తిలో కమ్యూనిటీ హాల్‌కు రూ.5లక్షలు, తిరుమలగిరి మండలంలోని మామిడాలకు రూ.5లక్షలు, వెలిశాలకు రూ.4లక్షలు, నందాపురం తండాకు రూ.4లక్షలు, రాఘవాపురం గ్రామానికి రూ.3.50లక్షలు, గుండెపురికి రూ.5లక్షలు, మర్రికుంటతండాకు రూ.5లక్షలు, నాగారం మండలం ఫణిగిరికి రూ.5లక్షలు, మాచిరెడ్డిపల్లెకు రూ.10లక్షలు, లక్ష్మాపురం గ్రామానికి రూ.5లక్షలు, పేరబోయినగూడేనికి రూ.5లక్షలు, నూతనకల్ మండలంలోని బక్కహేములతండాకు రూ.13లక్షలు, రామలింగాపురం గ్రామానికి రూ.5లక్షలు, జాజిరెడ్డిగూడెం మండలంలో మర్రిబావితండాకు రూ.5లక్షలు, అడివెంల సబ్‌స్టేషన్‌కు రూ.3లక్షలు, లచ్చిరాం తండాకు రూ.5లక్షలు, జాజిరెడ్డిగూడేనికి రూ.5లక్షలు చొప్పున కేటాయించారు. ఈ నిధులకు సంబంధించి పనులు త్వరలో ప్రారంభం కానున్నాయి.

ఇబ్బందులు తీరుతాయి



మర్రిబావితండాలో రోడ్డు కల్వర్టు నిర్మాణానికి నిధులు మంజూరు అయ్యాయి. కల్వర్టు లేక వర్షాలకు గిరిజనులు ఇబ్బందులు పడుతున్నారు. కల్వర్టు నిర్మాణంతో వారి కష్టాలు తీరనున్నాయి.

– కుంట్ల సురేందర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్

సీడీపీ ద్వారా నిధులు



నియోజకవర్గ అభివృద్ధి ప్రోగ్రాం(సీడీపీ) ద్వారా 2022–23 సంవత్సరానికి గానూ నాగారం, తుంగతుర్తి సబ్ డివిజన్లలో వివిధ పనులు చేపట్టేందుకు రూ.1.40కోట్లు మంజూరు అయ్యాయి. ఈ నిధులతో రోడ్లు, కాలువలు, కల్వర్టులు, కమ్యూనిటీ హాల్స్, ప్రహరీలు తదితర నిర్మాణ పనులు చేపట్టనున్నాం.

– గుర్రం కొండయ్య, పీఆర్ డీఈఈ

తొలితరం మహిళా ఉద్యమకారిణి సావిత్రీబాయి



ఉపాధ్యాయులను సన్మానిస్తున్న మంత్రి జగదీశ్‌రెడ్డి, ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్

సూర్యాపేటటౌన్ : స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలితరం మహిళా ఉద్యమకారిణి సావిత్రీబాయి పూలే అని రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. శనివారం రాత్రి జిల్లా కేంద్రంలోని మంత్రి క్యాంపు కార్యాలయం ఆవరణలో తెలంగాణ మోడల్‌స్కూల్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సావిత్రీబాయి పూలే జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్తమ సేవలందించిన మహిళా ఉపాధ్యాయులకు పూలే అవార్డులు అందజేశారు. ఈ కార్యక్రమానికి మంత్రి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సావిత్రీబాయి పూలే ఆశయాల సాధనకు ప్రతి ఉపాధ్యాయురాలు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్, మోడల్‌స్కూల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు భూతం యాకమల్లు, డీసీఎంఎంఎస్ చైర్మన్ వట్టె జానయ్యయాదవ్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, జెడ్పీ వైస్ చైర్మన్ గోపగాని వెంకటనారాయణగౌడ్, జెడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్, సంఘం నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రపంచ మేధావి బీఆర్ అంబేద్కర్



వర్ధమానుకోటలో అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎంపీ బడుగుల, ఎమ్మెల్యే కిశోర్

నాగారం : ప్రపంచ మేధావి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ అన్నారు. శనివారం వర్ధమానుకోటలో గ్రామంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహాన్ని ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్‌తో కలిసి ఆవిష్కరించి మాట్లాడారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆలోచన విధానాన్ని సీఎం కేసీఆర్ కొనసాగిస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ కూరం మణి వెంకన్న, తిరుమలగిరి మార్కెట్ కమిటీ చైర్మన్ సంకెపల్లి రఘునందర్‌రెడ్డి, వైస్‌చైర్మన్ యారాల రాంరెడ్డి, సర్పంచ్ బోయిని శోభలింగమల్లు, ఉపసర్పంచ్ ఈదుల కిరణ్, ఎంపీటీసీలు ఈరేటి స్వప్నఅంజయ్య, వడ్డే పరశురాములు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కల్లెట్లపల్లి ఉప్పలయ్య, గుండగాని అంబయ్యగౌడ్, ఎర్ర యాదగిరి, పీఏసీఎస్ చైర్మన్ కుంట్ల సురేందర్‌రెడ్డి, కొమ్మినేని సతీష్, తాటికొండ సీతయ్య, బండగొర్ల ఎల్లయ్య, పాదిల రమేష్, కందుకూరి ప్రవీణ్ పాల్గొన్నారు.

ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



స్వపరిపాలన దినోత్సవంలో పాల్గొన్న విద్యార్థులు

సూర్యాపేటటౌన్ : జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల నం.2లో శనివారం స్వపరిపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ముఖ్యమంత్రిగా, మంత్రులుగా, అధికారులుగా వేషధారణల్లో అలరించారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు ఎ.వెంకన్న, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

రేపు డైరీ ఆవిష్కరణ

భానుపురి : పట్టణంలోని సుమంగళి ఫంక్షన్ హాల్‌లో తెలంగాణ రాష్ట్ర విద్యుత్ కార్మిక సంఘం (టీఆర్‌వీకేఎస్) ఏ– 58 నూతన సంవత్సర డైరీని ఆదివారం మంత్రి జగదీశ్‌రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించనున్నట్లు ఆ సంఘం రీజినల్ సెక్రటరీ పిన్నని మల్లికార్జున్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. టీఆర్‌వీకేఎస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కేవీజాన్సన్, కోడూరి ప్రకాష్‌తో పాటు ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ దీపిక, ఎమ్మెల్యేలు గాదరి కిశోర్, బొల్లం మల్లయ్యయాదవ్, శానంపూడి సైదిరెడ్డి, ట్రాన్స్‌కో జెన్కో సీఎండీ హాజరవుతారని తెలిపారు.

హామీల అమలులో ప్రభుత్వం విఫలం



సమావేశంలో మాట్లాడుతున్న రామచంద్రయ్య

అర్వపల్లి : ఎన్నికల హామీల అమలులో బీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, నియోజకవర్గ ఇన్‌చార్జ్ కడియం రామచంద్రయ్య అన్నారు. శనివారం స్థానిక లక్ష్మీ ఫంక్షన్‌హాల్‌లో జరిగిన నియోజకవర్గ బూత్‌కమిటీ సభ్యుల సమ్మేళనానికి హాజరై మాట్లాడారు. ఈ సమ్మేళనానికి నియోజకవర్గంలోని 9మండలాల బూత్‌కమిటీ సభ్యులు హాజరయ్యారు. వర్చువల్ ద్వారా స్క్రీన్‌లపై బీజేపీ జాతీయ అధ్యక్షుడు నడ్డా, రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌ల ప్రసంగాలను తిలకించారు. నియోజకవర్గ కన్వీనర్ కాపా రవి అధ్యక్షతన జరిగిన సమావేశంలో జాయింట్ కన్వీనర్ కె.వెంకటేశ్వర్‌రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.సాయిబాబా, మేడబోయిన యాదగిరి, కూరాకుల వెంకన్న, రాజేష్, చంద్రశేఖర్, దీన్‌దయాళ్, కొంతం నాగార్జున్‌రెడ్డి, వివిధ మండలాల అధ్యక్షులు పగిళ్ల శంకర్, ఎం.చిరంజీవి, కె.సోమన్న, బి.రాజు, ఎం.వెంకట్‌రెడ్డి, జె.రమేష్, బి.సాగర్, సంజీవరెడ్డి, బంగారి, నాయకులు పాల్గొన్నారు.

ప్రభుత్వ సంస్థలు కార్పొరేట్ పరం



మాట్లాడుతున్న మల్లు నాగార్జున్‌రెడ్డి

తిరుమలగిరి : కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ పరం చేస్తోందని సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి ఆరోపించారు. శనివారం తిరుమలగిరి మండలం జలాల్‌పురం గ్రామంలో నిర్వహించిన ఆ పార్టీ గ్రామశాఖ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ఎల్ఐసీ, రైల్వే, ఓడ రేవులు వంటి ప్రభుత్వ రంగ సంస్థలను ఆదాని, అంబాని వంటి కార్పొరేట్ సంస్థలకు అప్పగిస్తుందని విమర్శించారు. నిత్యావసర వస్తువుల ధరలు అరికట్టడంలో ఘోరంగా విఫలమైందని ఆరోపించారు. గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు పెంచి సామాన్య ప్రజలపై ఆర్థిక భారం మోపిందని అన్నారు. కేంద్రంలో ఉన్న నరేంద్రమోదీ ప్రభుత్వాన్ని గద్దె దింపడానికి ప్రజలంతా సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు పాలిశెట్టి యాదగిరిరావు, బుర్ర శ్రీను, మండల కన్వీనర్ గుమ్మడవెల్లి ఉప్పలయ్య, కడెం లింగయ్య, సుదర్శన్, లక్ష్మి, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఆంగ్లంలో నైపుణ్యం సాధించాలి



చివ్వెంల : విద్యార్థినికి బహుమతులు అందజేస్తున్న ఉపాధ్యాయులు



నూతనకల్ : విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న కాంప్లెక్స్ హెచ్‌ఎం శ్రీనివాస్



ఆత్మకూర్ (ఎస్) : విద్యార్థిని అభినందిస్తున్న ప్రధానోపాధ్యాయుడు శంకర్ నాయక్

చివ్వెంల : విద్యార్థులు ఆంగ్లంలో నైపుణ్యం సాధించాలని కాంప్లెక్స్ హెచ్‌ఎం జి.కళారాణి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇంగ్లిష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 8, 9 తరగతుల విద్యార్థులకు స్పెల్ విజర్డ్, స్టోరీ టెల్లింగ్ విభాగాల్లో మండల స్థాయి పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పబ్బతి వెంకటేశ్వర్లు, మండల కన్వీనర్ డేగల కృష్ణ, కవిత, గైడ్ టీచర్ యామా రమేష్, ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, చెరుకు శ్రీను, చల్లా వెంకటేశ్వర్లు, బాణాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

నూతనకల్ : విద్యార్థులు ఆంగ్ల భాషపై పట్టు సాధించాలని ప్రధానోపాధ్యాయుడు దామెర శ్రీనివాస్ అన్నారు. శనివారం నూతనకల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఎల్టా మండల స్థాయి పోటీల్లో పాల్గొని మాట్లాడారు. మండల స్థాయి స్పెల్ విజార్డ్ పోటీల్లో మండల పరిధిలోని పెద నెమిల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన కార్తీక్ ప్రథమ, నూతనకల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన అఖిల ద్వితీయ స్థానం సాధించారు. స్టోరీ టెల్లింగ్ విభాగంలో కేజీబీవీకి చెందిన భార్గవి ప్రథమ, ఎర్రపహాడ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన రాధిక ద్వితీయ స్థానాలు సాధించారు. గెలుపొందిన విద్యార్థులకు ఎల్టా మండల కన్వీనర్ సిద్ధిక్‌పాషా షీల్డ్, ప్రశంసపత్రాలను, మండల కో కన్వీనర్ చవగాని వెంకయ్య డిక్షనరీలను అందజేశారు.

ఆత్మకూర్ (ఎస్) : మండల స్థాయి స్టోరీ టెల్లింగ్ కాంపిటీషన్‌లో పాఠశాల విద్యార్థులు ప్రథమ, ద్వితీయ బహుమతులు గెలుచుకోవడం అభినందనీయమని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శంకర్ నాయక్ అన్నారు. ఇంగ్లిష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన మండల స్థాయి స్టోరీ టెల్లింగ్ పోటీల్లో మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మోడల్ స్కూల్ విద్యార్థులు ప్రథమ, ద్వితీయ బహుమతులు గెలుపొందారు. పోటీల్లో గెలుపొందిన శ్రీజ, వరుణ్‌సందేష్, థామస్, మణిచరణ్‌లకు ఆంగ్ల డిక్షనరీలు అందించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఇంగ్లిష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ మండల కన్వీనర్ తన్నీరు విజయ్‌కుమార్, ఎండీ నజ్మతున్నీసా, వెంకటేశ్వర్లు, గురుచరణ్, మహాలక్ష్మి, గురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం సరికాదు



మాట్లాడుతున్న ఏపూరి సోమన్న

నూతనకల్ : రాష్ట్రంలో ప్రజా సమస్యలను పరిష్కరించడంలో సీఎం కేసీఆర్ నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికాదని వైఎస్సార్‌టీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఏపూరి సోమన్న అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతులకు రుణమాఫీ, మహిళలకు వడ్డీలేని రుణాలు, డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు, దళితులకు మూడు ఎకరాల భూమి వంటి హామీలను అమలుచేయకుండా ప్రజలను మోసగించారని ఆరోపించారు. ప్రజలు బీఆర్ఎస్ మోసాలను గ్రహించి రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌టీపీని ఆదరించాలని కోరారు. అనంతరం ఎర్రపహాడ్‌లో వైఎస్సార్‌టీపీ మండల అధ్యక్షుడు ముత్యం రవి తండ్రి భిక్షం దశదిన కర్మకు హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌టీపీ నాయకులు యాదగిరి, రాములు, ప్రేమ్, యాదయ్య, వెంకన్న, యాకస్వామి, జనార్దన్, అనిల్, అజయ్ పాల్గొన్నారు.

నూతన సంవత్సర క్యాలెండర్ల ఆవిష్కరణ



అర్వపల్లి జెడ్పీహెచ్‌ఎస్‌లో క్యాలెండర్లను ఆవిష్కరిస్తున్న జెడ్పీటీసీ వీరప్రసాద్, నాయకులు



సూర్యాపేట : క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న మీలా మహదేవ్, ట్రస్ట్ ఈసీ సభ్యులు

అర్వపల్లి : విద్యాభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోందని జెడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్ అన్నారు. శనివారం స్థానిక జెడ్పీహెచ్‌ఎస్‌లో పీఆర్‌టీయూ నూతన సంవత్సర క్యాలెండర్లను ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు జ్యోతుల చంద్రశేఖర్‌తో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ బాలునాయక్, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డి.యల్లయ్య, వి.సైదులు, పీఆర్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి సీహెచ్.రామలింగారెడ్డి, హెచ్‌ఎంలు జెల్లా ప్రసాద్, తబిత, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు సీహెచ్.ధర్మయ్య, డి.మహేష్, జి.చంద్రారెడ్డి, పురుషోత్తం, మధూకర్ తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

సూర్యాపేట : పర్యావరణాన్ని పరిరక్షించాల్సి బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని సుధాకర్ పీవీసీ మేనేజింగ్ డైరెక్టర్ మీలా మహదేవ్ అన్నారు. శనివారం పట్టణంలో గ్రీన్ క్లబ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రూపొందించిన 2023 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ట్రస్ట్ ఈసీ సభ్యులతో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జె.శశిధర్, ట్రస్టు అధ్యక్షుడు ముప్పారపు నరేందర్ కుమార్, జాయింట్ సెక్రటరీ డాక్టర్ తోట కిరణ్, కోశాధికారి ఉప్పల శ్రవణ్, ఉపాధ్యక్షులు బహురోజు ఉపేంద్ర చారి, గండూరి కృపాకర్, బంధు శ్రీధర్, ఈసీ సభ్యులు వనమా వెంకటేశ్వర్లు, ముప్పారపు నాగేశ్వరరావు, గుండా కిరణ్, పాలవెల్లి రమేష్, అనంతుల సువర్ణ లక్ష్మి, సోమ హేమమాలిని పాల్గొన్నారు.

మద్దిరాల : పీఆర్‌టీయూ మండల శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలెండర్లను మండల పరిధిలోని చిన్ననెమిల ప్రభుత్వ పాఠశాలలో ఆ సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు ధనావత్ శివయ్య ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆ సంఘం మండల అధ్యక్షుడు బాదావత్ దసురు, మండల ప్రధాన కార్యదర్శి వడ్డే మాధవరెడ్డి, సీనియర్ నాయకుడు పందిరి విష్ణుకుమార్, బాలగాని వియలక్ష్మి, మండడి విజయలక్ష్మి, వెంకట్రామిరెడ్డి, బొడ్డు భాస్కర్, ఉపేందర్‌రెడ్డి, ప్రదీప్ కుమార్ పాల్గొన్నారు.

పెన్‌పహాడ్ : విద్యా, ఉద్యోగ రంగాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించడంలో పీఆర్‌టీయూ టీఎస్‌దే కీలక పాత్ర అని పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడు సందాల వినోద్, ప్రధాన కార్యదర్శి నల్లా శ్రీనివాస్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆ సంఘం నూతన సంవత్సర క్యాలెండర్, డైరీలను ఎంఈఓ నకిరేకంటి రవి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు మామిడి వెంకటయ్య, గోపగాని గిరిగౌడ్, గవాస్కర్ రెడ్డి, అల్లాడి సత్యానారాయణగౌడ్, జమాల్‌షరీఫ్, సుదర్శన్ ప్రధానోపాధ్యాయులు వెంకన్న, ఉపేంద్ర చారి, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



పెన్‌పహాడ్ : డైరీ, క్యాలెండర్లను ఆవిష్కరిస్తున్న ఎంఈఓ నకిరేకంటి రవి



మద్దిరాల : చిన్ననెమిల ప్రభుత్వ పాఠశాలలో క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

శ్రీశైలం మృతి తీరనిలోటు

ఆత్మకూర్ (ఎస్) : సీపీఎం సీనియర్ నాయకుడు ఎరుకలి శ్రీశైలం మృతి సీపీఎంకు తీరని లోటని సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి అన్నారు. ఏపూరు గ్రామానికి చెందిన సీపీఎం కార్యకర్త ఎరుకలి శ్రీశైలం (50) శనివారం గుండెపోటుతో మృతిచెందారు. ఈ సందర్భంగా అతడి మృతదేహాన్ని మల్లు నాగార్జున్‌రెడ్డి సందర్శించి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, కొలిశెట్టి యాదగిరిరావు, మట్టిపెల్లి సైదులు, కందాల శంకర్‌రెడ్డి, జిల్లపల్లి నరసింహారావు, వీరబోయిన రవి, సీపీఎం మండల కార్యదర్శి అవిరే అప్పయ్య, సీనియర్ నాయకులు అబ్బగాని భిక్షం, డీవైఎఫ్ఐ నాయకులు సానబోయిన ఉపేందర్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.


అర్హులకే డబుల్ బెడ్‌రూం ఇళ్లు



దరఖాస్తుదారుల ఇళ్లకు వెళ్లి వివరాలు తెలుసుకుంటున్న తహసీల్దార్ అమీన్‌సింగ్

మద్దిరాల : అర్హులకే డబుల్ బెడ్‌రూం ఇళ్లు ఇవ్వడం జరుగుతుందని తహసీల్దార్ అమీన్‌సింగ్ అన్నారు. మండల కేంద్రంలో నిర్మించిన 75 డబుల్ బెడ్‌రూం ఇళ్లకు సంబంధించి 736 మంది దరఖాస్తు చేసుకోగా శనివారం రెవెన్యూ అధికారులు 3 బృందాలుగా ఏర్పడి దరఖాస్తుదారుల ఇళ్లకు వెళ్లి వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడారు. ఇళ్ల ఎంపికలో అక్రమాలకు తావులేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు మహ్మద్‌అలీ, లక్ష్మీనర్సింహారావు, కిరణ్, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

సైకిల్ యాత్రకు స్వాగతం



స్వాగతం పలుకుతున్న పటేల్ రమేష్‌రెడ్డి

భానుపురి : ఐరన్ మ్యాన్ ఆఫ్ ఇండియా అవార్డు గ్రహీత బొబ్బ రవీందర్‌రెడ్డి చేపట్టిన సైకిల్ యాత్రకు పట్టణంలోని కొత్తబస్టాండ్ వద్ద టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్‌రెడ్డి శనివారం స్వాగతం పలికారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు షఫీ ఉల్లా, గట్టు శ్రీనివాస్, ధరావత్ వెంకన్న, స్వామి నాయుడు, ఫరూక్, పిల్లల రమేష్ నాయుడు, శ్రీకాంత్, సిద్దు, దేవేందర్, ధర్మ, ఉపేందర్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

పోస్టల్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి



మాట్లాడుతున్న జెడ్పీటీసీ మామిడి అనిత

పెన్‌పహాడ్ : గ్రామ ప్రజలు పోస్టల్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని జెడ్పీటీసీ మామిడి అనితఅంజయ్య, సర్పంచ్ బైరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని అనంతారం గ్రామంలో బ్రాంచ్ పోస్టు మాస్టర్ అఖిలరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన పోస్టల్ మేళాను వారు ప్రారంభించి మాట్లాడారు. తపాలా శాఖలో అనేక పథకాలు చేపట్టడం జరిగిందని, వాటిని గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ పోస్టుమాస్టర్ అఖిలరెడ్డి, పంచాయతీ కార్యదర్శి రాజేష్, తపాలా శాఖ ఖాతాదారులు తదితరులు పాల్గొన్నారు.

నేడు శ్రీరామపాదుకల సందర్శన యాత్ర పూజలు

భానుపురి : అయోధ్య శ్రీరామ పాదుకల సందర్శన యాత్ర ఆదివారం సూర్యాపేటకు చేరుకుంటుందని, భక్తులు అధిక సంఖ్యలో హాజరుకావాలని సదాచార్ ట్రస్టు కన్వీనర్ ఈగ దయాకర్ గుప్తా తెలిపారు. శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అయోధ్య భాగ్యనగర శ్రీసీతారామ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సందర్శన యాత్ర జరుగుతుందన్నారు. ఆదివారం విద్యానగర్‌లోని సాయినిలయం అపార్ట్‌మెంట్‌లో పాదుకల పూజ, అభిషేకం, తీర్థప్రసాద వితరణ కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. కార్యక్రమంలో సదాచార్ ట్రస్టు సభ్యులు రావులపెంట రామనర్సయ్య, మహేశ్వరం రవిచంద్ర, మిర్యాల శివకుమార్, గోపారపు రాజు, బొల్లం సురేష్, గుండా వెంకన్న, కర్నాటి వంశీ పాల్గొన్నారు.

డ్రెయినేజీ పనులు ప్రారంభం

నాగారం : మండల పరిధిలోని ఫణిగిరిలో డ్రెయినేజీ నిర్మాణ పనులను సర్పంచ్ గట్టు నర్సింహారావు, ఎంపీటీసీ జంపాల శోభరాజు శనివారం ప్రారంభించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కల్లెట్లపల్లి ఉప్పలయ్య, ఉపసర్పంచ్ ఎర్ర నరేష్, శేఖర్‌రెడ్డి, అందే జాన్‌ప్రసాద్, కడారి పద్మయ్య, నాగరాజు, జనార్దన్ పాల్గొన్నారు.